# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



శనివారం 27 ఏప్రిల్ 2024 02 పేజీలు


## సిద్దు రామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న
## కేంద్ర ఎన్నికల సంఘ పరిశీలకులు



**బిక్కనూర్ ,ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశిగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయాన్ని శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘ పరిశీలకులు మోతిలాల్ షేటే, శ్రీ వివేకానంద లు ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న కోనేరును, ఇతర, పర్యాటక ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, కొడకండ్ల రామకృష్ణ కేంద్ర ఎన్నికల పరిశీలకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కేంద్ర పరిశీల కుల వెంట ఎమ్మార్వో శివ ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఉన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
## వలన మేక మృతి



**నాగిరెడ్డిపేట్ 26 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

నాగిరెడ్డి పెట్ మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ కు గురువారం అంటుకొని మేక మృతి చెందినట్లు, మేక యజమాని అయిన ఎండి కాజా మియా శుక్రవారం తెలిపారు, ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఏదుల్ మేక 15,000 రూపాయలు విలువగల మేక గురువారం సాయంత్రం మృతి చెందిందని బాధితుడుతెలిపారడు. తన 15 వేల మేక మృతిచెందినందుకు విద్యుత్ అధికారులు తనకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు కోరారు.

## ఉత్తమ కోర్టు
## పోలీస్ కానిస్టేబుల్గా ఎంపిక

**కామారెడ్డి సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డిలోని కోర్టులో శుక్రవారం జిల్లా జడ్జి శ్రీదేవి, కానిస్టేబుల్ రాజులను ఉత్తమ కోర్టు పోలీస్ కానిస్టేబుల్గా ఎంపిక చేసి ప్రశంస పత్రము అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజులు కానిస్టేబుల్ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారం అయినందున వారిని ప్రశంసించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ సింధు శర్మ పాల్గొని వారిని అభినందించారు.



## ఇంటర్ విద్యార్థికి సన్మానం

**లింగంపేట్ ,ఏప్రిల్26 ,సూర్య,మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన విజ్జులత ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించడంతో గ్రామస్తులు శుక్రవారం ఆమెను అభినందించారు. పిట్లం మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు బాపులే కళాశాలలో చదివి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000/985 మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతో ఆమెకు గ్రామ మాజీ సర్పంచ్ హనుమవ్వ లింగంపేట్ విద్యాధికారి రామస్వామి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాయన్న,మహేందర్,కిషన్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## డీఎస్పీ ఆధ్వర్యంలో
## జాతీయ రహదారిపై తనిఖీలు



**సదాశివనగర్ ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని 44వ జాతీయ రహదారి దగ్గి వద్ద ఏర్పాటుచేసిన పోలీసు ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం వదిలిపెట్టారు.. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు 50వేల లోపు డబ్బులను తీసుకువెళ్లాలని, అంతకుమించి ఎక్కువ నగదు తీసుకువెళ్తే వాటికి సంబంధించిన సరైన పత్రాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ సీఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి సిఐ రవీందర్, సదాశివనగర్, గాంధారి, లింగంపేట్, ఎల్లారెడ్డి ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఉన్నారు. కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి

## ఉపాధి హామీ పనులలో పాల్గొన్న
## ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

**బిక్కనూర్ ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మల్లు పల్లి లో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులలో శుక్రవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పలుగు పార పట్టి స్వయంగా పనులను చేపట్టి ఉపాధి హామీ కూలీలను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడాలని, ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని పంచాయతీ సెక్రటరీలను, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఇప్పటికే ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాధిక, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.



## రైల్వే స్టేషన్లో కొనసాగుతున్న
## శ్రీరామ నవమి వేడుకలు



**కామారెడ్డి ,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి: కామారెడ్డి రైల్వే స్టేషన్ ఆవరణలో శ్రీరామనవమి వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. శ్రీ రాముడు, సీత, ఆంజనేయ స్వామి పాటలపై చేసిన చిన్నారుల నృత్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈమెరకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. భక్తులు పూజలో పాల్గొని మొక్కులను తీర్చుకున్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక
## సహాయం అందజేత

**బిక్కనూర్ ఏప్రిల్ 26 సూర్యా మేజర్ న్యూస్:**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన శామర్తి అనురాధ అనే యువతికి తల్లిదండ్రులు లేకపోవడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి యువతి వివాహానికి పుస్తె మట్టెలతో పాటు, 20 వేల రూపాయల నగదును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా యువతి వివాహానికి తనవంతుగా ఆర్థిక సహాయం చేసిన భీమ్ రెడ్డిని యువతి బంధువులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి సిద్ధిరాములు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మండల ప్రత్యేక అధికారి



బిక్కనూరు ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని భాగిర్తి పల్లి మల్లుపల్లి గ్రామాలలో ఎస్ డి ఎఫ్ నిధులతో ఆయా గ్రామాలలో రెండు లక్షల రూపాయల నిధులతో మంచినీటి ట్యాంకు నుండి గ్రామానికి నీటిని సరఫరా చేసేందుకు నూతనంగా పైప్ లైన్ వేయడం జరిగింది. ఈమేరకు శుక్రవారం మండల ప్రత్యేక అధికారిని సుష్మా రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పైపులైను పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాధిక, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, మిషన్ భగీరథ అధికారులు ఉన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్ ను సన్మానం ఇచ్చిన చంద్రారెడ్డి



బిక్కనూర్ ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన ఏదుల్లా ఇంద్రసేనారెడ్డిని శుక్రవారం కామారెడ్డి జిల్లా ఆర్.బి.వి.ఆర్.ఆర్. విద్యాపరిషత్ ట్రస్ట్ కమిటీ చైర్మన్ నాగర్తి చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని బీబీపేట మండల కేంద్రానికి చెందిన ఇంద్రసేనారెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ గా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొలిమి రాజ్ కుమార్ రెడ్డి,, ఉపాధ్యక్షులు బాణాల మల్లారెడ్డి,కార్యదర్శి ధర్మారెడ్డి మండల రెడ్డి సంఘ అధ్యక్షుడు రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

బిక్కనూర్ ,ఏప్రిల్ 26 ,సూర్య మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని ఉన్న వన దుర్గ పెద్దమ్మ ఆలయ ఆవరణలో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత వారం ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా నిర్వహించిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి భక్తుడు సమర్పించిన ఓడిబియ్యాన్ని వండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ముదిరాజ్ సంఘ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బండి రాములు, కోశాధికారి పసుల రమేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి

- జడ్పీటిసి శ్రీలత సంతోష్ రెడ్డి



లింగంపేట్,ఏప్రిల్ 26 ,సూర్య,మేజర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని లింగంపేట్ జడ్పీటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సురాయిపల్లి, లింగంపేట్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప దపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సురాయిపల్లి గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి రాహుల్ గాంధీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్నా పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి కూలీలను వేడుకున్నారు. ప్రచార కార్యక్రమంలో టీపీసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ సిద్దరామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నల రాజు,ఫతీయోద్దీన్,అఫ్రోజ్,కాసిం,రాజశేఖర్ రెడ్డి, బండి రాజయ్య,ఏదుల్,రవి,దత్తు,ఇర్ఫాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లు ప్రతి ఒక్కరూ బీజేపీ కి ఓటు వేసేలా చూడాలి

- ఈ సారి జహీరాబాద్‌లో కాషాయ జండా ఎగరటం ఖాయం- బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్

హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కి ఓటు అడిగే హక్కు లేదు - బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ ప్రభారి గంగారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్,

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో బీజేవైఎం ఆధ్వర్యంలో యువ సమ్మేళనం కార్యక్రమం కామారెడ్డి పట్టణంలోని రాజారెడ్డి గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన




బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ మాట్లాడుతూ, కొత్త ఓటర్లు ప్రతి ఒక్కరూ బీజేపీ కి ఓటు వేసేలా ప్రతి బీజేవైఎం కార్యకర్త చూడాలనీ అన్నారు. యువత మొత్తం బీజేపీ వైపే ఉన్నారని, నరేంద్ర మోదిని ప్రధానిగా కోరుకుంటున్నారని అన్నారు. యువత బంగారు భవిష్యత్తు కోసం నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేయాలని సూచించారు. ఈ సారి జహీరాబాద్ లో కాషాయ జండా ఎగరటం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.పార్లమెంట్ ప్రభారి గంగారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలే బీజేపీ నీ మరోసారి గెలిపిస్తాయనీ అన్నారు. తెలంగాణలో మెజారిటీ స్థానాలు గెలుచుకుంటాం అని అన్నారు. గ్యారంటిలను అమలు చేయని కాంగ్రెస్ కి ఓటు అడిగే హక్కు లేదు అని అన్నారు. వికసిత భారత్ కోసం బీజేపీ కమలం పువ్వు గుర్తుకి ఓటు వేయాలి అన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గంధల చైర్మన్ కాంగ్రెస్ చేరిక

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంధాలయ చైర్మన్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకర్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



సదాశివనగర్ ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన కంచర్ల అఖిల అనే విద్యార్థిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘనంగా సన్మానించారు. సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అఖిల గత రెండు రోజుల క్రితం వెల్లడించిన ఇంటర్ ఫలితాలు బైపిసి లో 990 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడో స్థానం దక్కించుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ విద్యార్థిని అభినందిస్తూ సన్మానించారు. గతంలో అనారోగ్యానికి గురైతే మాజీ ఎమ్మెల్సీ కవిత ద్వారా 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి వైద్య సేవలు అందించారు. అనారోగ్యంతో ఉన్న బాలిక ఆరోగ్యం మెరుగు అవడం తిరిగి ఇంటర్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి నరసింహులు, మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు సాయ గౌడ్, గైని రమేష్, బాల్ రెడ్డి , లింగాల శ్రీనివాస్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం



రాజంపేట, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నమ్మి తండా గ్రామంలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను వివరిస్తూ పంద్రాగస్టు లోపల రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను వివరిస్తూ ప్రచారం చేశారు రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఉచిత కరెంట్ మహిళలకు బస్సు ఫ్రీ ఇస్తున్న విషయం ఓటర్లకు చెప్తూ ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నడిమి తండా పార్టీ ప్రెసిడెంట్ దేవి సింగ్. ఉప సర్పంచ్ షేర్ సింగ్.ప్రధాన కార్యదర్శి బాల్ సింగ్. పాల్గొన్నారు

## కొండగట్టుకు కాలినడకన హనుమాన్ స్వాములు

బిక్కనూర్ ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు శుక్రవారం కాలినడకన బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు హనుమాన్ మాల ధరించిన స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు అంతకుముందు హనుమాన్ మాల ధరించిన స్వాములు స్థానిక హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రగా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి బయలుదేరి వెళ్లారు.

